18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 17 సెప్టెంబరు 2024 పేజీలు 8




## రూ.1.19 లక్షలు పలికిన గణేశుని లడ్డు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్. మండలంలో వినాయక మండపాల వద్ద నవరాత్రులను భక్తులు ఘనంగా నిర్వహించారు పసుపుగల్లులో మండల టిడిపి నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వినాయక ప్రతిమను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సోమవారం నిమజ్జనానికి తరలించారు. బాణా సంచా కాలుస్తూ కేరింతల నడుమ నిమజ్జనం నిర్వహించారు. వినాయక లడ్డు వేలం పాటను నిర్వహించగా గ్రామానికి చెందిన చొక్కా వెంకటేశ్వర్లు 1.19 లక్షలకు పాట పాడారు.

# వలసల నివారణకే జాబ్‌మేళా

### దర్శి సర్వతోముఖాభివృద్ధి నా లక్ష్యం - నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయం

### నా ఆశయా సాధనకు సహకరించాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి



దర్శి, మేజర్‌న్యూస్: వలసల నివారణకే జాబ్‌మేళాను ఏర్పాటు చేశామని, దర్శి సర్వతో ముఖాభివృద్ధి తన లక్ష్యం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈనెల 18న నిర్వహించబోయే జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో మొత్తం 32 కంపెనీలు పాల్గొం టాయన్నాయని పేర్కొన్నారు. గొట్టిపాటి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయమని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతూనే ఉంటుందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా ఏర్పాటు చేస్తా మన్నారు. ఇప్పటికే 800 పైగా నిరుద్యో గులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. నిరుద్యోగుల ఉపాధికి దారి చూపే కీలక వేదికగా ఎంప్లాయిమెంట్ సెల్ ప్రారంభించామని, వలసలను నివారించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి చూపడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. చదువు మధ్యలో ఆపిన వారు, డిగ్రీ తరువాత ఉపాధి కోసం అన్వేషించే వారికి ఉద్యోగాల కోసం తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంప్లాయిమెంట్ సెల్ పేరిట క్యూఆర్ కోడ్ లింకులో అభ్యర్థుల వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకుంటే నిరుద్యోగి అనే గుర్తింపు వస్తుందన్నారు, తద్వారా వారి అర్హతకు తగిన ఉద్యోగం పొందే అవకాశం దక్కుతోందన్నారు. చదువుతో సంబంధం లేకుండా 14 సంవత్సరాలు దాటిన ఎవరైనా ఈ ఎంప్లాయిమెంట్ సెల్‌లో తమ అర్హతల వివరాలను నమోదు చేసుకోవచ్చునని వివరించారు. విద్యార్హత, ఆధార్, కులం, నివాస ధృవపత్రాలతో ఉపాధి అవకాశానికి నమోదు చేసుకోవచ్చన్నారు. దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్లూరు, ముండ్లమూరు ప్రాంతాల్లో చాలా మంది యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇతర దూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్, బెంగుళూరు వంటి ప్రాంతాలకు వెళ్లి తాపీ మేస్త్రీలు, వర్కర్లుగా పని చేస్తున్నారని, వీరందరికీ స్థానికంగా ఉపాధి దొరకకపోవడమే కారణమని గుర్తించామన్నారు. ఇలాంటి పరిస్థితులను సరిదిద్ది స్థానికంగానే ఇక్కడి యువతకు ఉపాధి చూపేందుకు ప్రణాళికాబద్ధంగా కొన్ని ప్రముఖ కంపెనీలతో చర్చించి, ఈ ఎంప్లాయిమెంట్ సెల్ రూపొందించామని వివరించారు. ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి సహకారంతో రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహాయ సహకారాలతో దర్శి నియోజకవర్గ అభివృద్ధికి అనేక రకాల ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలో దిశానిర్దేశం చేసే

మిగతా 3లో





# పంచాయతీ నిధులు స్వాహా

### సెక్రటరీ కనుసన్నల్లోనే వ్యవహారమంతా...

### ప్రైవేటు ఉద్యోగి ఖాతాకు నిధులు మళ్లింపు

### దృష్టిసారించని జిల్లా ఉన్నతాధికారులు

కొండేపి, మేజర్‌న్యూస్: ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అధికారులే ప్రజాధనాన్ని దోచుకోవడం పరిపాటిగా మారింది. నియోజకవర్గ కేంద్రమైన కొండేపిలో పంచాయతీ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న బిళ్ళ అంకయ్య గత ప్రభుత్వంలో ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ప్రస్తుతం మండల కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఒక ప్రైవేట్ ఉద్యోగి మొచర్ల కిరణ్‌కుమార్ పేరు మీద లక్షల రూపాయల పంచాయతీ నిధులను బదలాయించారనే ఆరోపణలు వినవస్తున్నాయి. వీరిరువురూ ప్రజల సొమ్ముతో జేబులు నింపుకున్నా జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించక పోవడానికి కారణమేంటని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కిరణ్‌కుమార్‌కు టంగుటూరు మండలం ఎం.నిడమానూరులోని ఎస్‌బిఐ బ్యాంక్ ఖాతా నెంబరు 20167727107 నెంబరుకి కొండేపి పంచాయతీ నిధులను బదలాయించి సెక్రటరీ సొమ్ము చేసుకున్నారు. అంతేకాకుండా కిరణ్ కుమార్ క్లాక్ మిత్రగా కొండేపి పంచాయతీలో వీధులు ఊడ్చినట్లుగా పేరు నమోదు చేసి సియఫ్ యంయస్‌లో లబ్దిదారుని సంఖ్యలో 1001418959లో ప్రతి నెలా ఆరువేల చొప్పున 60 నెలలు తీసినట్లు సమాచారం. ఈ సెక్రటరీ వ్యవహారం ఇలా ఒకటి కాదు రెండు కాదు లోతుగా వెళ్ళి పరిశీలిస్తే కోట్ల రూపాయలు అవినీతి బట్టబయలయ్యే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. ఏదిఏమైనా పంచాయతీ నిధుల దుర్వినియోగంపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





## రైతులకు అండగా ఎన్డీయే ప్రభుత్వం

### వెలిగొండ పూర్తి చేసి, జిల్లాన సస్యశ్యామలంగా మారుస్తాం

### రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

### రైతు సంఘ నేతలతో మంత్రి డాక్టర్ స్వామి వెల్లడి



8 లో...

## ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోండి

### టిడిపి కార్యకర్తలపై దాడులకు నిరసనగా ర్యాలీలకు పిలుపు

### ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన తెలుపనున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

8 లో...



## నియోజకవర్గ అభివృద్ధికి విఘ్నాలు లేకుండా చూడాలి: డాక్టర్ లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం అభివృద్ధికి ఎటువంటి విఘ్నాలు లేకుండా చూడాలని వినాయకకుని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ పూజలు నిర్వహించారు. దర్శిలోని సందువారి పాలెంలో ఏర్పాటు చేసిన గణేశుని ఉత్సవాలలో సోమవారం పూజలు చేశారు. సందువారిపాలెం ప్రజానీకం పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. దర్శి నియోజకవర్గ ప్రజాభివృద్ధికి ఎటువంటి విఘ్నాలు లేకుండా చూడాలని, దర్శి నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, చైర్మన్ పిచ్చయ్య, ఐటీడీపీ అధ్యక్షులు సందు రామయ్య, కర్నా శ్రీను, గోపు ఎర్రయ్య, పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు, తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జస్వంత్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విజయలక్ష్మీ పురం నందు నేటి దినపత్రిక సూర్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పాలపర్తి రాము నవ్య కుమారుడు పంచల ఫంక్షన్ 12వ పుట్టినరోజు వేడుకలలో జశ్వంత్‌కుమార్‌ని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావులు ఆశీర్వదించారు.

## వరదబాధితులకు, అన్న క్యాంటీన్‌కు విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని అర్ధవీడు మండల టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చేరెడ్డి చిన్న కాశిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తన వంతు సహకారంగా విజయవాడ వరద బాధితులకు రూ. 5116లు, గిద్దలూరు పట్టణంలో ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.5116లు చెక్కుల ద్వారా ఎమ్మెల్యేకి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరాళమిచ్చిన కాశిరెడ్డిని అభినందించారు.

## స్వామివారి లడ్డు వేలం పాటలో సొంతం చేసుకున్న బండ్రెడ్డి రజిని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శీలం వారి పాలెంలో ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటలో పాల్గొని రూ.11, 300 లకు బండ్రెడ్డి రజిని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పరిషత్ సభ్యులు ఆమెను సన్మానించారు.అనంతరం సూర్య లంక బీచ్ లో నిమజ్జనం చేశారు.

## కృష్ణా నది వరద నేపథ్యంలో నా గ్రామానికి నా భరోసా




కొల్లూరు,మేజర్‌న్యూస్: తోకలవానిపాలెం గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సహకారంతో సుమారు ముడు లక్షలు విలువైన బట్టలు, నిత్యవసర వస్తువులు పంపిణీ,జరిగినది.ఈ సందర్భంగా జరిగిన సభలో తోకలవానిపాలెం గ్రామానికి చెందిన ఉద్యోగులు మాట్లాడుతూ కృష్ణా నది వరద నేపథ్యంలో బాధలో ఉన్న గ్రామస్తులను ఆదుకోవడంలో చాలా సంతోషంగాఉందన్నారు.

## పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే బూచేపల్లి

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని పడమటి వెంకటాపురం కొచ్చర్లకోట గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తల ఇంట జరుగుతున్న వివాహ వేడుకలో దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సం దర్భంగా వధూవరులను తలిదండ్రులు పార్టీ నాయ కు లు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భవ్యశ్రీని అభినందించిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర పర్యావరణ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ వారు నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్ లో జాతీయస్థాయిలో ప్రథమ స్థానం వహించి పేరు తెచ్చి పెట్టిన కొండ మంజులూరు హై స్కూల్ విద్యార్థిని పంచుమర్తి భవ్యశ్రీ ని కలెక్టర్ జె వెంకట మురళి సోమవారం ఉదయంకలెక్టర్ బంగ్లా లో జరిగిన ఈ కార్యక్రమంలో అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ భవ్య శ్రీ నీ కుశల ప్రశ్నలు వేసి ఆసక్తికరమైన సమాధానాలు రాబట్టారు జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ పెద్దయ్యాక ఏమవుతావని అడిగారు. ఐఏఎస్ చదవాలని అనుకుంటున్నట్లు భవ్యశ్రీ చెప్పగా అభినందిస్తూ దానికి తగిన సబ్జెక్టులను ఎలా ఎంచుకోవాలో మార్గదర్శనం చేశారు. విద్యార్థిని తల్లిదండ్రులను పలకరించి విద్యార్థిని విద్యాభ్యాసం గురించి,వారి కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకున్నారు.భవ్య శ్రీ మొదటి నుండి చిత్రలేఖనంలో ఆసక్తి కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు తెచ్చుకునేలా కృషి చేయాలని అన్నారు. చిత్రలేఖనంలో భవ్యశ్రీ కి



చక్కటి మార్గ నిర్దేశం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ అనిత, చిత్రలేఖన ఉపాధ్యాయులు టి వెంకటేశ్వరరావులను ప్రత్యేకంగా అభినందించారు. పదివేల రూపాయల నగదు పారితోషికాన్ని చెక్కు రూపంలో భవ్యశ్రీ కి అందజేశారు.జ్ఞాపిక తో బాటు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి కె. నారాయణ రావు, జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి డి ప్రసాద రావు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, సైన్స్ కో ఆర్డినేటర్ పావని భాను చంద్ర మూర్తి,సికిందర్ మీర్జాన్, రామ కోటి రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లంక ప్రాంత ఉపాధ్యాయులకు చేయూత

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులు వ్యక్తులు కాదు, భావి భారత పౌరులను తయారు చేసే శక్తులని అపుస్మా ప్రైవేటు పాఠశాలల బాపట్ల జిల్లా అధ్యక్షులు యం.వి.రావు, కార్యదర్శి ఎస్ రవిశంకర్,కోశాధికారి వేల్పూరు నాగేశ్వరరావు అన్నారు.ఇటీవల కృష్ణానదికి సంభవించిన వరదల కారణంగా లంక, తదితర గ్రామాలలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యా బోధనలు చేస్తున్న ఉపాధ్యాయులకు అపుస్మా ఆధ్వర్యంలో సోమవారం దుస్తులు,నిత్యవసర సరుకులు అందించారు. భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామంలో నున్న స్వాతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న 40 మందికి కరస్పాండెంట్ల సంఘం కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల్లో ముంపుకు గురైన భట్టిప్రోలు,రేపల్లె, కొల్లూరు,వేమూరు, మండలాలలోని ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్ల ఉపయోగార్థం జిల్లా కరస్పాండెంట్ల సంఘం రూ 1 లక్ష 8 వేలు విరాళంగా సేకరించి దుప్పటి,చీర,ధోవతి,కండువా,లుంగీ మరియు నిత్యవసర



సరుకుల కిట్లును అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులుయు రామకృష్ణ,వేమూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ ఉప్పు శ్రీనివాసరావు, కార్యదర్శి అక్కిరెడ్డి,రేపల్లె నియోజకవర్గం ప్రెసిడెంట్ ఎం యోన్ బాబు,నియోజకవర్గ గౌరవాధ్యక్షులు చింపిరి పార్థసారథి, సీనియర్ సభ్యులు ఎంవి ప్రసాద్,విశ్వశాంతి ఇంగ్లీష్ మీడి యం హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.పి వెంకట్రావు, స్వాతి స్కూల్ కరస్పాండెంట్ జి రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

## హత్యకు గురైన ఏసు బాబు

- ఆర్థిక సంబంధాలే హత్యకు కారణమా !
- అర్ధగంటలో సంఘటన స్థలానికి చేరుకున్న 108, పోలీసులు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: సూర్య లంక సముద్రతీరం ప్రాంతంలో వ్యక్తి హత్య జరగడం బాపట్లలో సంచలనంగా మారింది. సమాచారం మేరకు కృష్ణాజిల్లా పెదప్రోలుకు చెందిన బాచు ఏసు బాబు గత కొన్ని సంవత్సరాలుగా బాపట్ల పట్టణంలోని 14వ వార్డు హనుమంతరావు కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. వృత్తిరీత్యా చిన్న చిన్న షాపులు పెట్టుకుని వ్యాపారాలు చేసుకునే వారికి అప్పులు ఇస్తూ తిరిగి తీసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో సోమవారం ఏసు బాబు ద్విచక్ర వాహనంపై సూర్యలంక వెళ్తున్న సమయంలో గుర్తుతెలి యని వ్యక్తి మార్గమధ్యంలో కత్తితో దాడి చేశాడని



సమాచారం. బాపట్ల రూరల్ పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్య శాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుమస్తా కొక్కిలిగడ్డ చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రూరల్ పోలీసులు. మృతుడు వడ్డీలకు నగదు అప్పు లించే క్రమంలో ఆర్థికప రమైన అంశాలతో వివాదం రేగడంతో హత్య జరిగిందా, లేదా ఇంకేమైనా వివాదాలు ఉన్నాయా అనే కోణంతో పాటు వివిధ కోణాలలో పోలీసులు కేసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి భార్య అమ్ములు మాట్లాడుతూ తన భర్త ఇంట్లో ఉండగా ఏసుబాబు వద్ద అసిస్టెంట్‌గా నెల రోజుల క్రితం పనిలో పెట్టుకున్న ఆదర్శ నగర్‌కు చెందిన కొక్కిలిగడ్డ చంద్రశేఖర్ నాలుగున్నర గంటలకు ఆదర్శనగర్ రావాలని ఫోన్ చేసి చెప్పడంతో తన భర్త డబ్బులు తీసుకోవడం కోసం వెళ్లి హత్యకు గురయ్యాడని మృతుడి భార్య తెలిపింది. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# జాబ్‌మేళాలో 27 మంది అభ్యర్థులు ఎంపిక

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె లో శారద ఐటిఐ కళాశాలలో జరిగిన జాబ్ మేళా కార్యక్రమంనందు 27 మంది అభ్యర్థులు ఎంపిక చేసినట్లు ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ బడుగు వెంకట నారాయణ సోమవారం తెలిపారు. దివీస్ ఫార్మకంపెని జాబ్ మేళా నిర్వహించిందన్నారు. ఈ జాబ్ మేళా నందు ఐటిఐ ఎలక్ట్రీషన్, ఫిల్టర్, డీజిల్ మెకానిక్ చదివిన 10 మంది అభ్యర్థులు ఎంపికయ్యాలన్నారు. మరియు బీటెక్, బిఎస్సి కెమిస్ట్రీ, బి ఫార్మసీ, చదివిన అభ్యర్థులను కూడా 17 మందిని ఎంపిక చేసామన్నారు ఐటిఐ చదివిన అభ్యర్థులకు నెలకు రూ 15000, బిఎస్సి, కెమిస్ట్రీ, అభ్యర్థులకు నెలకు రూ 18000 లు తోపాటు ఇతర అలవెన్స్ ఇతర సదుపాయాలు ఉంటాయని ఆయన చెప్పారు. ఐటిఐ అభ్యర్థులకు వెంటనే ఉద్యోగంలో చేరేందుకు అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చామన్నారు. ఇతర డిగ్రీ అభ్యర్థులకు



త్వరలో అపాయింట్మెంట్ ఆర్డర్ ఇస్తామని ఆయన తెలియజేశారు. ఈ జాబ్ మేళా లో శారద ఐటిఐ కరస్వామి బడుగు వెంకట నారాయణ, దివిస్ ఫార్మా కంపెనీ హెచ్ఆర్ లు హరికృష్ణ, అమర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ మండే ప్రసాద్, ఆవుల భుజంగం, అభ్యర్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## 40 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణానది వరదల సందర్భంగా పలు ఇబ్బందులు ఎదుర్కొన్న భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామంలోని 40 కుటుంబాలకు మండల కేంద్రమైన చెరుకుపల్లి లిటిల్ హార్ట్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన విద్యార్థులు సమిష్యంగా రూ 17వేలు సమకూర్చుకుని తోడ్పాటు నందించడంతో 40 కుటుంబాల వారికి నిత్యవసర సరుకులు అందించడం జరిగిందని హై స్కూల్ కరస్పాండెంట్ చింపిరి పార్థసారథి తెలిపారు.సోమవారం సాయంత్రం పెదలంక సచివాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో 40 కుటుంబాలకు వరద బాధితులకు చేయూతను అందించారు.బాధితులకు సహాయంగా వంటనూనె, కందిపప్పు, చింతపండు తదితర వస్తువులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో లిటిల్ హార్ట్స్ హై స్కూల్ సిబ్బంది, పెద లంక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో కసెట్టి జగన్




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజులపాడు పంచాయతీలోని, లక్ష్మక్కపల్లె గ్రామానికి వెళ్లే దారికి ఇరువైపులా చిల్లకంప అల్లుకొని ఉండగా, రహదారి వెంట ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి. అది గమనించిన లక్ష్మక్కపల్లె ఎంపీపీఎస్ స్కూల్‌లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు కసెట్టి జగన్ బాబు తన సొంత నిధులతో జెసిబి సహాయంతో చిల్లకంపను తొలగించడం జరిగింది. తానే కొంతసేపు జెసిబి డ్రైవర్‌గా అవతారమెత్తి కంపని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని ,సమాజ సేవకు కొంత సమయం, డబ్బు కేటాయించాలని తెలియజేశారు. అందుకని ప్రతిఒక్కరూ దేశానికి, మనతోటి వారికి, సమాజానికి వీలైనంత సేవ చేయాలని కోరారు.

## సీఐగా హసన్ బాధ్యతలు



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: మండల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జి.హసన్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరి చారు. త్రిపురాంతకంలో ఇప్పటివరకు సిఐగా పనిచేస్తున్న ఎస్.సుబ్బారావు జిల్లా కేంద్రంలో చేరారు. త్రిపురాంతకంలో చేరిన సిఐ హసన్ గుంటూరు జిల్లాలో పనిచేస్తూ ప్రకాశం జిల్లాలోని దర్శి పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలోగల త్రిపురాంత కం లో నూతన సిఐగా బాధ్య తలు స్వీక రించారు. ఆయన మాట్లాడుతూ త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ కార్యాలయ పరిధిలో గల కురిచేడు దొనకొండ త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాల ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకునేందుకు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.

# ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఒంగోలు బిజేపి బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బిజెపి జాతీయ కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్‌యాదవ్ జన్మదిన వేడుకలను ఒంగోలు రాం నగర్ 1 వ లైన్‌లో బిజెపి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయా రావు ప్లాట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయారావు మాట్లాడుతూ గత ఎన్నికలలో పార్టీ నన్ను సత్య కుమార్ యాదవ్ విజయం కోసం ధర్మవరంలో పని చేశామని గుర్తు చేశారు. 25 రోజులు ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, నేడు ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో వైద్యశాఖమంత్రిగా సత్యకుమార్ ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. అతిథిగా హాజరైన బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ సత్యకుమార్ యాదవ్‌తో నాకు 1999 నుండే పరిచయం ఉందన్నారు. ఆయన వెంకయ్య నాయుడు పిఏ కావడం వలన ప్రకాశం జిల్లాలో ప్రతి బిజెపి కార్యకర్తలను నాయకులను పేరుపెట్టి పిలిచే పరిచయాలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థాయికి వెళ్లాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా. కొమ్మి నరసింహారావు, ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బొద్దులురి ఆంజనేయులు, రాయపాటి అజయ్, మాకినేని అమరాసింహ, ఐ. సీతారామయ్య, తీగల సత్యవతి, పి.వి కృష్ణా రెడ్డి, ఏ. అనిల్, కాట్ర గడ్డ శ్రీనివాసరావు, వై. సురేష్, గుఱ్ఱం రంగనాథ్, అల్లరి రామయ్య, పి. మధు యాదవ్, పి. తిరుమల పెట్లూరి ప్రసాదరావు, పాలపర్తి కమలాకర్, రాజేష్ వర్మ, తానికొండ సురేష్, రమేష్, దనిసెట్టి రాము, ఉమ్మిడి శెట్టి నాగేశ్వరరావు, దని శెట్టిపావని, అరవింద, శ్రీలక్ష్మి, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

**అద్దంకి భాజపా ఆధ్వర్యంలో ...**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వైద్యశాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించి వైద్య సిబ్బందికి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం హస్పిటల్‌లో ఉన్న పేషెంట్స్‌కు బ్రెడ్స్, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాలేషాబాబు విరాట్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రగుంట శ్రీనివాసరావు, జిల్లాకిసాన్ మోర్చాకార్యవర్గ సభ్యులు దేవరపల్లి సురేష్, అద్దంకి పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తమాసు నాగరాజు, పట్టణ నాయకులు గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది అన్నారు.

## వరద బాధితులకు దొడ్డవరం గ్రామవాసుల విరాళం

### ఎమ్మెల్యే బిఎన్‌కు రూ 1,55,500 నగదు అందజేత



మద్దిపాడు, మేజర్‌న్యూస్: దొడ్డవరం,తెల్లపాడు గ్రామ దాతలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ గారి కార్యాలయంలో ఆయనను కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ 1,55,500ను మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, దొడ్డవరం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డెంపూడి శ్రీను, నిడదాల ఆంజనేయుల ఆధ్వర్యంలో సేకరించి ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్‌బాబు, రాష్ట్రపార్టీ కార్యదర్శి అడాకా స్వాములు, పంచాయతీ వార్డు సభ్యులు కొరపాటి దుర్గారావు, వెంకట్రావు, మూరబోయిన సురేష్, కొత్త భరతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో జమాయత్ ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో స్టార్ టింబర్ డిపో నందు మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇస్లాం చివరి ప్రవక్త ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ఈద్ మిలాద్-ఉన్-నబీ లేదా ఈద్-ఎ-మిలాద్‌గా జరుపు కుంటారని మిలాద్ ఉన్ నబీ విశిష్టత గురించి మహమ్మద్ ప్రవక్త జీవిత పరిచయ కార్యక్రమం కూడా ఏర్పాటు చేసి మహమ్మద్ ప్రవక్త జీవిత త్యాగాల ప్రపంచ మానవాళికి ఆయన అందించిన శాంతి సందేశాల మానవ వాలి జీవిత విధానం గురించి పరమ పవిత్ర గ్రంథం పవిత్ర ఖురాన్ అవతరణ, సందేశం గురించి విపులంగా షేక్.ఖదీర్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్.జె.వి నారాయణ, విశ్రాంత హౌసింగ్ ఎఈ గోరంట్లయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ అబ్దుల్ రఖీబ్, చిన్న మసీద్ మత గురువు ఉస్మాన్, ముస్లిం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీవేత్త డాక్టర్ అంకమ్మరావుకు శ్రీ పడవల లక్ష్మణస్వామి పురస్కారానికి ఎంపిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలుకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, కవి, ఆంధ్రోపన్యాసకులు, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్యల అధ్యక్షుల యిన డాక్టర్ నూనె అంకమ్మ రావు చేస్తున్న సాహిత్య కృషిని గుర్తించి వారిని ఈ ఏడాది 'శ్రీ పడవల లక్ష్మణస్వామి స్మారక స్ఫూర్తి పురస్కారం -2024'కు ఎంపిక చేసినట్లు 'సహజ సాహితి సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ' అధ్యక్షులు వడలి రాధాకృష్ణ, పురస్కార ప్రదాత పివిఆర్ ప్రసాద్‌లు సంయుక్తంగా తెలియజేశారని, ఈ పురస్కారాన్ని నగదు బహుమతిని ఈనెల 22వ తేదీన ఆదివారం ఉదయం చీరాల' రోటరీ క్లబ్ సమావేశ మందిరం'లో జరిగే సాహిత్య సభలో ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం చేస్తారని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం(నరసం) గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, కళామిత్రమండలి ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయిలు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా పురస్కారానికి ఎంపికైన అంకమ్మ రావుకు నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా.నాగభైరవ ఆదినారాయణ, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, మిడసల మల్లికార్జునరావు, డా సంతవేలూరి కోటేశ్వర రావులు, యు.వి. రత్నం, కె.బాలకోటయ్య, నరసం కోశాధికారి బీరం అరుణ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## గణేష్‌యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు

పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం పంగులూరులో సినిమా హాల్ సెంటర్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల్లో భాగంగా సోమవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన హంస వాహనంపై విఘ్నేశ్వరుని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. వినాయకుడు, భద్రకాళి అమ్మవారు, పార్వతిదేవి, శివ, బ్రహ్మ రాక్షసుడు వేషధారణలో నృత్యాలు చేస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. భారీగా బాణాసంచాను కాలుస్తూ ఘనంగా వినాయకుడి ఊరేగింపు నిర్వహించారు. పలు వేషధారణలో అభినయిస్తూ వేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ప్రత్యేక అలంకారంలో ఉన్న గణనాథున్ని దర్శించడానికి భారీగా ప్రజలు తరలివచ్చారు. ఆదివారం రాత్రి నిర్వహించిన శివలింగాకారంలో ప్రత్యేకంగా తయారు చేయించి స్వామి వారి దగ్గర నవరాత్రులు పూజలు నిర్వహించిన 20 కేజీల లడ్డు పాట అత్యధికంగా రూ.55వేలకు పాటిగుంట నాయుడు సుబ్బారావు పాట పాడి, ఆ లడ్డును భక్తులకు పంచిపెట్టారు.నవరాత్రుల పాటు ప్రత్యేకంగా పూజలు అందుకున్న గణపతి నిమర్జనానికి గణేష్‌యూత్‌సభ్యులు సిద్ధం చేస్తున్నారు.



## వలసల నివారణకే జాబ్‌మేళా

మొదటి పేజీ తరువాయి రాజకీయ అనుభవశాలి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వ సవ్యసాచిగా ఉన్న డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, యువ నాయకత్వానికి స్ఫూర్తిగా నిలిచిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మార్గదర్శకంలో దర్శి అభివృద్ధి రూపు రేఖలు మార్చాలనే తపనతో పని చేస్తున్నట్లు తెలియజేశారు. దర్శి నియోజకవర్గ యువతకు ఉపాధి చూపడంలో మా సంకల్పానికి తోడుగా నిలిచే ప్రతీ ఒక్క కంపెనీని, సంస్థను కలుపుకుని ముందుకు వెళతామని, దర్శి సర్వతోముఖాభివృద్ధికి అహరహం పనిచేయడమే మా లక్ష్యమని వివరించారు. తన ఆశయ లక్ష్యానికి సహకరించే ప్రతీ ఒక్క టీడీపీ, జనసేన, బీజేపీ అధినాయకత్వానికి, కార్యకర్తల శ్రేణులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ ఛైర్మన్ పిచ్చయ్య, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, కురిచేడు మండల పార్టీ అధ్యక్షుడు నెమలయ్య, దొనకొండ మండల పార్టీ అధ్యక్షుడు శివ కోటేశ్వరరావు, టౌన్‌పార్టీ అధ్యక్షుడు యాదగిరి వాసు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్‌ను బాధితురాలకి అప్పగించిన పోలీసులు

### పోలీసులకు, ఆటోవాలాకు కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: పోగొట్టుకున్న బ్యాగ్‌ను తిరిగి బాధితురాలకు పోలీసులు అప్పగించారు. వివరాల్లోకి వెళితే సోమవారం ఉదయం ఒంగోలు కేశవస్వామి పేటకు చెందిన మిందల లలిత సాయి, విక్రమ్ సింహపురి రైల్లో నెల్లూరు నుంచి ఒంగోలు వచ్చి రైల్వే స్టేషన్ వద్ద ఆటోలో ఇంటికి వెళ్లి దిగి వెళ్లిపోయింది. ఆటో డ్రైవర్ మేకల ప్రసాద్ ఆటోలో బ్యాగ్‌ను చూసి బ్యాగ్‌ను టు టౌన్ సీఐ మేడా శ్రీనివాస రావు అందజేశారు. బ్యాగ్ మరచిపోయి మహిళ వివరాలు తెలుసుకొని బ్యాగ్‌ను 2టౌన్ పోలీసులు ఆటోడ్రైవర్ సమక్షంలో మహిళకు అందజేశారు. అందులో ఉన్న బంగారం మహిళ చూసుకొని అన్ని వస్తువులు ఉన్నాయని తెలిపి పోలీసులకు, ఆటోడ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా మరచిపోయిన బ్యాగ్‌ను అందజేసిన ఆటో డ్రైవర్‌ను 2 టౌన్ సీఐ ప్రత్యేకంగా అభినందించారు. సీఐతో పాటు రైటర్ విప్పర్ల వెంకట్రావు, మహిళా కానిస్టేబుల్ ఉన్నారు.

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ శివరామయ్య



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మిలాడి నబి పండుగ సందర్భంగా సోమవారం మద్దిపాడు ఎస్.ఐ శివరామయ్య మండలంలోని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పర్యవేక్షణ నిమిత్తం మండల కేంద్రంతో పాటు వెల్లంపల్లి, పెద్దకొత్తపల్లి గ్రామాలలో గల మసీదులను పరిశీలించారు. మండలంలో ప్రశాంత వాతావరణంలో ముగిసిన వినాయక చవితి ఉత్సవాల మరుసటిరోజే మిలాడి నబి పండుగ రావడంతో ఎటువంటి అల్లర్లు జరగకుండా మండలంలో ఉన్న మసీదుల వద్దకు వెళ్లి ముస్లింలకు మిలాడి నబి శుభాకాంక్షలు తెలుపడంతో పాటు పెద్దలతో మహమ్మద్ ప్రవక్త జన్మించిన రోజును స్మరించుకొని శాంతిని పాటించాలన్నారు. గ్రామాల్లోని పరిస్థితుల గురించి సమాచారం తెలుసుకున్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో 432వ రక్తదానం

అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రక్త దానవిభాగ డైరెక్టర్ చుండూరి మురళీసుధాకరరావు ప్రోత్సాహంతో 432వ రక్తదానం సోమవారం జరిగింది. రక్త హీనతతో బాధ పడుతున్న గోపాలపురం గ్రామ వాసి కోయి లక్ష్మికి రక్తం అత్యవసరముగా ఎక్కించవలసి రావటంతో, వైద్యుల సూచన మేరకు వారి బంధువులు రోటరీ కార్యదర్శి, రక్తదాన విభాగ డైరెక్టర్ చుండూరి మురళీ సుధాకరరావు ని సంప్రదించారు. ఆమేరకు ఏజీపి, రొటేరియన్ యరమోతు రమేష్ ని ప్రోత్సహించి వారిచేత రక్తదానం చేయించారు. దీనితో మురళీ సుధాకరరావు ప్రోత్సహించిన 432వ రక్త దానమయింది. రక్తదాన ప్రోత్సాహకులు మురళీసుధాకరరావుని, రక్త దాత రమేష్‌ను రోటరీ అధ్యక్షులు




చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు అభినందించారు.

# మాజీ సైనికులను అభినందించిన ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆగస్టు 15 న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో విజయవంతంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జరిగిన ప్రేడ్ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల మాజీ సైనికులకు బాపట్ల జిల్లా అధ్యక్షులు, ఎంపీటీసీ తాంగ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయబడిన సన్మాన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా సన్మానించారు.ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ మన బాపట్ల ప్రాంత్రం నుండి కూడా ముగ్గురు మాజీ సైనికులు(కొట్ర శ్రీనివాసరావు, పల్లప్రోలు వాసు, మద్రి వీరాస్వామి) రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనటం సంతోష దాయకం



అని కొనియాడి, అభినందనలు తెలియ జేశారు. సభాధ్యక్షులు ఎంపీటీసీ తాంగ్ర సాంబశివరావు మాట్లాడుతూ, మాజీ సైనికుల కార్యక్రమాలకు ఎప్పుడు పిలిచినా చక్కటి చిరునవ్వుతో రావటం అదేవిధంగా చనిపోయిన సైనికులు అంతిమ యాత్రలలో కూడా తప్పని సరిగా పాల్గొంటూ తన దేశభక్తిని చాటుకునే ఒక మహోన్నతమైన వ్యక్తి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అని గుర్తు చేశారు. కార్యక్రమం లో జనసేన తరపున పాల్గొన్న బాపట్ల సన్వయకర్త నామన వెంకట శ్రీమన్నారాయణ కూడా ప్రేడ్ లో పాల్గొన్న మాజీ సైనికులను ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపటం సంతోష దాయకం అని పలువురు మాజీ సైనికులు కొనియాడారు. కార్యక్రమ ంలో బాపట్ల పట్టణ టిడిపి అధ్యక్షులు గోలపల శ్రీనివాస రావు, రిటైర్డ్ రైల్వే యూనియన్ నాయకులు, సీనియర్ రాజకీయ నాయకులు ముప్పిరి రాజశేఖర్ బాబు, బీజేపీ సీనియర్ నాయకులు, సంపత్ గణపతి పరివార్ అధ్యక్షులు బాబు నాగేంద్ర, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేష రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రటరీ ఆశోది రామకృష్ణా రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు షేక్ అల్లావుద్దీన్, యూనియన్ మీడియా ప్రతినిధి షేక్ కరిముల్లా, జిల్లా యూనియన్ సభ్యురాలు మాధవి లత మొదలగు మాజీ సైనికులు, వితంతువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రూ.10,116లు విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రారంభించనున్న 'అన్న క్యాంటీన్' నిర్వహణకు గిద్దలూరు పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని తన వంతు సహకారంగా రూ.10,116లు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి అందచేశారు. పట్టణానికి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ గడ్డం భాస్కర్ రెడ్డి కుమార్తె గడ్డం అపర్ణ పట్టణంలో త్వరలో ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు తన సహకారంగా విరాళమిచ్చారు. సదరు నగదును తన తండ్రి గడ్డం భాస్కర్ రెడ్డి, సోదరుడు బాలంకిరెడ్డి ఎమ్మెల్యేకి అందచేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌కు విరాళం అందించిన అపర్ణను ఎమ్మెల్యే అభినందించారు.

## గణేశ్ ఉత్సవాల్లో అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో బొగ్గరవారి వీధి గణేశ మండపంలో కొనసాగుతున్న ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమ న్వయ కర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆయనకు సాదర స్వాగతం పలికి ఆహ్వానిం చారు. మండపంలో గణేశునికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్న ప్రసాద వితరణకు కొబ్బరికాయ కొట్టి శ్రీ కారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతి నిధులు, బొగ్గరపువారి వీధి యూత్, నాయకులు పాల్గొ న్నారు.

## దళిత గిరిజనుల అభివృద్ధికి సహకరించండి: బడ్జెట్ వాచ్ వినతి

మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో దళితులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా సభ్యులు బాపట్ల పార్లమెంటు సభ్యులు టి.కృష్ణ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ల కొరకు 12 వేల సీట్లు అందుబాటులో ఉండగా, 39000 దరఖాస్తులు ప్రతి సంవత్సరం వస్తున్నాయి, అంటే 27000 మంది విద్యార్థులు గురుకులాల్లో చదువు కునే అవకాశం ప్రతి సంవత్సరం కోల్పోతున్నారని, వీరిలో బాలికలు డ్రాప్ అవుట్స్‌గా మిగిలిపోతున్నారని ప్రభుత్వం ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి సంవత్సరం 20 కొత్త గురుకుల పాఠశాల లను నిర్మించి వాటికి అవసరమైన బడ్జెట్‌ను కేటాయించా లని,ప్రతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కొరకు ఒక బాలుర, ఒక బాలిక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నిర్మించి,అందుకొరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించా లని, మరి ముఖ్యంగా బాపట్ల లాంటి నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో విద్యార్థుల



సంఖ్యకు అవసరాలకు అనుగుణంగా తగ్గిన నూతన విద్యా సంస్థల ఏర్పా టుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందించే స్వయం ఉపాధి పథక ంలో ఎన్ఎస్ ఎఫ్ డి సి, అనేక సంక్షేమ పథకాలను పునః ప్రారంభించి అమల్లోకి తీసుకోరా వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు నల మాల తిరుపతిరావు బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ దేవ రపల్లి డేవిడ్ రాజు, కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు గుమ్మడి ఏసురత్నం, సలగల చంటి, పొందుగల ప్రసాదరావు, శ్రీలత భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: బీజేపీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిసెట్టీ ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికార ప్రతినిధి జేవీ నారయణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, బండారి జయప్రసాద్, మారుతి ప్రసాద్, రమేష్, ముప్పురి శ్రీనివాసులు, రామకృష్ణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదానానికి ఎమ్మెల్యే తాటిపర్తి విరాళం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం కొలుకుల సెంటర్‌లో సోమవారం గణపతి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భక్తులచే సామూహిక గణపతి సహిత అష్టగణపతి హోమాలు చేశారు. ఒకవైపు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ మండపాల వద్ద వేద పండితులు ఆయుత చండీ అతిరుద్ర వేద పారాయణం చేస్తూ హోమం నిర్వహించారు. మరో వైపు సామూహిక పూజ వేదిక వద్ద స్వామీజీ వందలాది మంది మహిళా భక్తులతో రుద్రాభిషేకం, కుంకుమార్చన, విష్ణుసహస్రనామ, సౌందర్యలహరి పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం చేయించారు. సా యంత్రం శ్రీసిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా కన్నుల పండువగా నిర్వహించారు.



హోమాలు, పూజా కార్యక్రమాలను పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తిలకించి తీర్థ, అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి యర్రగొండపాలెం వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ తాటిపర్తి చంద్రశేఖర్ ఎనిమిది క్వింటాల బియ్యం అరవై వేల డబ్బులు విరాళంగా ఇచ్చారు. ఆయనకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## సంగం డెయిరీ విక్రయకేంద్రాన్ని ప్రారంభించిన వెంగయ్య

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని కెనరాబ్యాంక్ సమీపంలో రాగసాని పుల్లయ్య నూతనంగా ఏర్పాటుచేసిన సంగం డెయిరీ పదార్థాల విక్రయకేంద్రాన్ని సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్రంలోనే సంగండైరీ ఉత్పత్తులకు మంచిపేరు ఉన్నట్లు మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా సంగండైరీ విక్రయకేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అదేవిధంగా ప్రజలకు నాణ్యతయుతంగా డైరీ పదార్థాలు అందించాలని వ్యాపారం బాగాఅభివృద్ధి చెంది మంచిపేరు తెచ్చుకోవాలని నిర్వాహకునికి సూచించారు. ఈ సందర్భంగా పాలపదార్థాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్య



క్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాల కొండయ్య, వైయస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షుడు మేకల చినతిరపతయ్య యాదవ్, పలువురు నాయకులు, స్థానికులు తదితరులు ఉన్నారు.

# అధికారంలో భాగస్వామ్యమే లక్ష్యం: దాసరి చెన్నకేశవులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: అధికారంలో భాగస్వామ్యం పొందడమే గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ ప్రధాన లక్ష్మమని ఆ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి చెన్నకే శవులు అన్నారు. సోమవారం మార్కాపురం పట్టణంలోని ప్రతిభ కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు లింగం గుంట్ల రామలింగం అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొ ని మాట్లాడారు. సామాన్యుడి చేతిలో అధికార పగ్గాలు ఉండాలన్న సంకల్పంతో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనవడు భీమారావు యశ్వంత్ అంబేద్కర్ సాక్షాత్తు స్థాపించిన పార్టీ గ్లోబల్ రిపబ్లిక్ అండ్ పార్టీ అని అన్నారు. ధనవంతులు దోపిడిదారులు నేరగాళ్ల రాజకీయాన్ని ఉపాధిగా ఎంచుకొని సామాన్యుడిని చట్ట సభలకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పార్టీకి బాబాసాహెబ్ అంబేద్కర్ మనవడు యశ్వంత్ అంబేద్కర్ జాతీయ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతి రంగంలో పేదవాడు భాగస్వామి కావాలని పేదవాడు చట్టసభల్లో అడుగు పెట్టాలని పరిపాలనలో పేదవాడు అగ్రగామిగా ఉండాలని కుల మతాలకు అతీతంగా పేదవాళ్లు అందరూ ఏకమై రాజకీయం



చేయాలని అన్నారు. త్వరలో సభ్యత్వ కార్యక్రమాలు పూర్తి చేసి మార్కాపు రంలో అంబేద్కర్ మనవడి ద్వారా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసే ప్రయత్నం కూడా చేస్తున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది దార్లరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది అబ్దుల్ సలాం, ముస్లిం మైనార్టీ నాయకులు పల్నాటి రెహ మాన్, జి.వెంకటేశ్వర్లు, లింగాల శీను, కాశీశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కరపత్రికను ఆవిష్కరించారు.

## వరద బాధితులకు ఎన్నారై డాక్టర్ దేవి లక్ష విరాళం

రేపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాలలో నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు రేపల్లె నియోజకవర్గం నగరం మండలం సజ్జ వారి పాలెం గ్రామానికి చెందిన డాక్టర్ దేవ భక్తుని దేవి (ఎన్నారై) వరద బాధితులను ఆదుకునేం దుకు సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టిడిపి నాయకులు శివప్రసాద్‌కి లక్ష రూపాయల చెక్కులు విరాళంగ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుభాష్ తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం పరిశీలించారు. రిజిస్టార్ కార్యాలయం ఎదురుగా నిర్మిస్తున్న రైతు బజార్ నిర్మాణం పనులు పరిశీలించి పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే త్వరలో ప్రారంభించనున్న అన్నా క్యాంటీన్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, ఐవి నారాయణ, షేక్ షరీఫ్, అహ్మద్, లక్ష్మయ్య, వై.శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే ఉగ్రకు రూ.20వేలు విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి కనిగిరి పట్టణానికి చెందిన గడ్డం గురు పద్మలత 20 వేలు విరాళాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి సోమవారం అందజేశారు. పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించే ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి విరాళాలు అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఈ సంధర్భంగా గురు పద్మలతను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఉన్నారు.

## వైసీపీ దాడులపై కఠినంగా వ్యవహరించాలి



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడులు మితి మీరుతున్నాయని పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఎన్నికలు సమయంలో మహిళా అని చూడకుండా అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. టిడిపి కార్యకర్తలపై దాడులు చేసి, గాయపరచి ఎన్నికలలో వైకాపా లబ్ది పొందిం దన్నారు. బోట్లపాలెం, దేకనా కొండా గ్రామాలలో టిడిపి కార్యకర్తలపై దాడి చేశారన్నారు. ప్రజా విశ్వాసం లేని వైకాపా నాయకులు ప్రజలను రెచ్చగొట్టి రాజకీయాలు చేయడం సరికాదన్నారు. నియోజకవర్గంలో వైసిపీ దాడులుపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలని సిఐ రామారావుకు గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు వినతిపత్రంను అందచేశారు.

## కనిగిరి ఎస్సైగా టి.శ్రీరామ్ నియామకం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఎస్సైగా టి.శ్రీరామ్‌ను నియ మిస్తూ జిల్లా ఎస్పీ దామోదర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ ఎస్సైగా పని చేస్తున్న టి.త్యాగరా జును విఆర్‌కు బదిలీ చేశారు.

# గణనాధుని ఊరేగింపులో తృటిలో తప్పిన ప్రమాదం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గణనాధుని నిమజ్జనం కోసం నిర్వహిస్తున్న ఊరేగింపులో తృటిలో పెను ప్రమాదం తప్పిన సంఘటన సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రమైన ఒంగోలు నుండి భారీ ఎత్తులో ఉన్న గణేష్ విగ్రహము నిమజ్జనం కోసం కొత్తపట్నం బీచ్ తరలిస్తుండగా కొత్తపట్నం సమీపంలో పెట్రోల్ బంకు వద్ద విద్యుత్ మెయిన్ లైన్‌కు తగిలి కండక్టర్ తెగిన సంఘటన జరిగింది. విద్యుత్ మెయిన్ లైన్ కావడంతో ఘోర ప్రమాదం తప్పింది. ఆ విగ్రహం కనీసం 30 అడుగుల ఎత్తు, 20 అడుగులు వెడల్పు ఉండడంతో గణేష్ విగ్రహం తలకు కిందనే ఉన్న ఇనుప ఫ్రేమ్ కు తగలకుండా ఉండడంతో ప్రమాదం తప్పినట్లు గణేష్ భక్తులు తెలిపారు. గణేష్ విగ్రహం పెట్టే నిర్వాహకులు విగ్రహాన్ని తరలించే సమయంలో ఎలాంటి ప్రమాదాలు, సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా నిమజ్జనానికి తీసుకుని వెళ్లే మార్గాన్ని పరిశీలించు కుని ఆ మార్గానికి అణువుగా ఉండే విగ్రహ పరిమాణం లో తీసుకుంటే ఎలాంటి పొరపాట్లు ఉండవని గ్రామస్తులు అంటున్నారు. ఉదయం 11 గంటలకు సమయంలో ఈ సంఘటన జరగడంతో గ్రామాల్లో నాలుగు గంటల పాటు విద్యుత్ అంతరాయం కలిగింది. విద్యుత్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ లైన్ మరమ్మతు చేసి విద్యుత్ ను పునరుద్ధరింప జేశారు. దీనికి తోడు మరో భారీ గణేష్ విగ్రహం రావడం బస్టాండ్ సెంటర్ నుండి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వరకు తీవ్ర వ్యయ ప్రయాసలతో అడ్డంకులు తొలగించు కుంటు రావడంతో వెనుక ట్రాఫిక్ స్తంభించిపోయింది. విషయం తెలుసుకున్న కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ హుటాహుటిన రంగంలోకి దిగి రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్ స్థానంలో ఇరుక్కున్న టైర్లును జెసిబితో ముందుకు తీసుకుని వచ్చి లైన్ క్లియర్ చేయడం జరిగింది. దీంతో వెనుక ట్రాఫిక్ లో ఆగిపోయిన గణేష్ భక్తులు అక్కడనుండి బీచ్ వరకు మరో ఆటో లను లేదా నడక దారి న వెళ్ళవలసి వచ్చింది. దీంతో భక్తులు తీవ్ర అసహనానికి గురయ్యారు. ఇలాంటి పొరపాట్లు పునరావృ తం కాకుండా రాబోయే గణేష్ నిమజ్జనం లో విగ్రహాలు రోడ్డుకు అనుసరించి తగిన పరిమాణంలో తీసుకుని వస్తే స్వేచ్ఛగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఇతరులకు అసౌకర్యం కలగకుండా గణేష్ నిమజ్జనం వైభవంగా ముగిం చుకొని వెళ్లవచ్చని గ్రామస్తులు అంటున్నారు. పోలీసు లు కూడా ఇలాంటి సంఘటనలు గుర్తుంచుకొని రాబోయే సంవత్సరంలో వినాయక చవితికి విగ్రహాలు పెట్టుకునే ముందుగానే విగ్రహ పరిమాణానికి కూడా కొలతలు ఇస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు.

## ప్రేమను పంచిన ప్రవక్త ముహమ్మద్: ఎంపీ తెన్నేటి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం వివేకానంద కాలనీ ఎంపీ క్యాంప్ కార్యాలయం నందు మీలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ మానవాళికి ప్రేమను,కరుణను బోధించి సన్మార్గం వైపుకు నడిపించిన మహనీయుడు అని అన్నారు. అన్యాయంగా చిందించే ప్రతి నెత్తుటి బొట్టుకూ అల్లాహ్ వద్ద సమాధానం ఇచ్చుకోవాల్సి ఉంటుందని బోధించిన శాంతిదూత.తన జీవితం మొత్తం సత్యం పలికి, ఆకలితో ఉన్న వానికి అన్నం పెట్టండి, అనాధలను ఆదుకోండి అని బోధించిన గొప్ప కరుణామయుడు ప్రవక్త ముహమ్మద్ అని కొనియాడారు. మానవులంతా పరస్పరం సోదరులేనని, కనుక మీరంతా సమానులేనని సామాజిక సమానత్వం ప్రకటించి సమతను సాధించిన ప్రవక్త ముహమ్మద్ జీవితం అందరికీ ఆదర్శం అని తెలిపారు.ద్వేషాన్ని ప్రేమతో జయించు అని బోధించి తనను శారీరకంగా, మానసికంగా హింసించిన వారి శ్రేయస్సు కోసం ప్రార్థన చేసి ప్రపంచానికి ప్రేమను పంచిన ప్రవక్త ముహమ్మద్ జీవితం మననం చేసుకుందాం అని శ్లాఘించారు.

## మార్కాపురం డీఎస్పీగా నాగరాజు బాధ్యతలు



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: నూతన డి.ఎస్.పి గా నాగరాజు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం పోలీస్ డిఎస్పి కార్యాలయ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాల ప్రజలు సమ స్యలు ఏమైనా ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసి సమస్యలు పరిష్కరించు కునేందుకు ఎప్పుడు ప్రజలకు పోలీస్ అధి కారులు సిబ్బంది అందుబాటు లో ఉంటారని ఆయన అన్నారు. పోలీసులకు ప్రజలు సహకరి ంచాలని ఆయన కోరారు. అసాంఘిక కార్యకలా పాలు చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ఎమ్మెల్యే



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 8వ వార్డులో మిలాద్ ఉన్ నబీ వేడుకలు సోమవారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మె ల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన ప్రేమ, సహనం, శాంతి మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి ,యువత అధ్య క్షులు షేక్ ఫిరోజ్, పార్లమె ంట్ అధికార ప్రతినిధి తమ్మ నేని వెంకటరెడ్డి, షేక్ జంషీర్, ఐవి నారాయణ, గుడిపాటి ఖాదర్, అహ్మద్, లక్ష్మయ్య ఉన్నారు.

## ఓజోన్ పొర రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఓజోన్ పొర పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సోమవారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత కిరణాలను ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణకోటికి వీటి వల్ల వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుందని అన్నారు. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణించి పోతోందని తెలిపారు. ఓజోన్‌ను రక్షించడం జీవితాన్ని రక్షించడమే అని అన్నారు. 2050 సంవత్సరానికి ఓజోన్ పొరను 1980కు ముందున్న స్థాయికి రావడం కోసం మన వంతు కృషి చేయాలని అందుకు అడవుల నరికివేతను పూర్తిగా నిలిపి వేసి మొక్కలు విరివిగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, పారా లీగల్ వాలంటీర్ జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ పి.నవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.60 వేలు విరాళం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: వరద బాధితులకు చేయూత నిమిత్తం సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో దాతల నుండి వసూలు చేసిన రూ.60 వేలు రూపాయలను టిడిపి నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్, రమణారావు తదితరులు ఒంగోలులో సోమవారం సాయంత్రం సంతనూతల పాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ సర్పం చులు నువ్వుల రాఘవరావు, నెప్పలి కనకయ్య, టిడిపి నాయకులు బి.వెంకటరామయ్య, శేషారా వు, బొడ్డపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బెల్ట్ షాపులను నియంత్రించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: గత రెండు నెలల నుండి రేపల్లె నియోజకవర్గం లో మద్యం బెల్ట్ షాపులు వందల సంఖ్యలో నిర్వహించడం సిగ్గుచేటని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ ఆఫ్ పీపుల్ నేషనల్ కోఆర్డినేటర్స్ మంది పడ్డారు. సోమవారం సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానమైన మద్యం వైన్స్ షాపులు వారు బెల్టు షాపుల వారికి కోటర్ బాటిల్ పై రూ 20 నుండి 30 రూపాయలు అదనంగా తీసుకుని బెల్ట్ షాపుల వారికి విక్రయిస్తుండడంతో ప్రతి గ్రామంలోనూ అధిక సంఖ్యలో బెల్ట్ షాపులు నిర్వహించడం జరుగుతుందని వారు ఆరోపించారు. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో ఈమద్యం బెల్ట్ షాపుల వ్యవహారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి హ్యూమా రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ తరపున కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో పిన్ని సాంబశివరావు, కారుమూరి యానో క్ బాబు, జుజ్జువరపు సురేష్, ఉప్పల శ్రీ కొండ తదితరులు ఉన్నారు.

# వరద బాధితులకు సాయం చేసిన రియల్ ఎస్టేట్ బిల్డర్స్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధి తుల సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తు న్నారు. బాపట్ల రియల్ ఎస్టేట్ బిల్డర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 10 లక్షల రూపాయలు చెక్కును బాపట్ల శాస నసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజే శారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ముంచెత్తిన వరదలతో సర్వం కోల్పోయిన బాధిత ప్రజలను మళ్ళీ సాధారణ స్థితికి తీసుకువచ్చి, అన్ని విధాలా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. కష్టాల నుండి వరద బాధితులను గట్టెక్కించే



వరకు మన ప్రభుత్వం విశ్రమించబోదు. తోచిన సాయంతో ముందుకు రావాలని ఇచ్చిన పిలుపు మేరకు స్పందించి విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. వరద బాధితుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నా. వీరితో పాటు సాయానికి ముందు కొచ్చి న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలు పుతున్నాను అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేం ద్ర వర్మ రాజు తెలియజేశారు. ఇంకానూ విరాళాలు ఇవ్వదలచిన దాతలు సి.ఎం రిలీఫ్ ఫండ్ పేరిట చెక్కు రూపంలో ఇవ్వవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్ర మంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్లమూడి వెంకటేశ్వరావు(మాజీ తెదేపా పట్టణ అధ్య క్షుడు), గుండ్రెడ్డి శివ, గోపాలం రెడ్డియ్య, నీలం చిన్న బుజ్జి, వీరాస్వామి, ఆర్మీ రవి, గోపాలం రామస్వామి, సుబ్బారావు, అంజిరెడ్డి, బాబుల్ రెడ్డి, మురళి, ఉప్పల వీరా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంప్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో డాక్టర్ బ్రహ్మానం దరెడ్డి ఆధ్వర్యంలో కిమ్స్ వైద్యుల నిపుణుల సహాయం తో ఉచిత మెగా వైద్య శిబిరం విశ్వ భారతి స్కూల్, కొంగలవీడు రోడ్డు శ్రీనివాస థియేటర్ సమీపంలో ఏర్పాటు చేశాను. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ బ్రహ్మానం దరెడ్డి, షుగర్ వైద్య నిపుణులు బిపి, మోకాళ్ళ నొప్పులు, థైరాయిడ్, కీళ్ల నొప్పులు నడుము నొప్పులు మోకాళ్ళ నొప్పులు విష జ్వరాలను మొదలగు వ్యాధులను పరీక్షిం చును. డాక్టర్ ఎన్.గాయత్రి, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్, లివర్, ప్రేగు వైద్య నిపుణులు డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి మోకాళ్ళు కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ చల్లా కపిల్ కార్తికేయ రెడ్డి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ బి.కిరణ్ కుమార్ రెడ్డి, జనరల్ లాప్రోస్కోపిక్ సర్జరీ డాక్టర్ సౌమ్యా రెడ్డి, కంటి కంటి వైద్య నిపుణులు హాజరై పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పేషెంట్ల అందరికీ చికిత్స చేయించి కావలసిన మందులు ఇచ్చి అత్యవసర ఆపరేషన్ చేయు వారిని కిమ్స్ హాస్పిటల్‌కు పంపించారు.

## నేడు శ్రీ శ్రీ గాయత్రి విశ్వకర్మ జయంతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మెయిన్ బజార్ రేడియో బావి సెంటర్ అభయ ఆంజనేయ స్వామి దేవా లయం నందు ఈనెల 17వ తేది భగవానుడు విశ్వకర్మ జయంతి మహోత్సవ పూజా కార్యక్రమములు జరు గు ను. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొంటారు. భక్తాదులందరూ ఈ పూజాకార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిం దిగా కోరారు. శ్వేత కోలాట బృందం వారిచే గొప్ప ప్రోగ్రా ం కలదు అందరు ఆహ్వానితులే విశ్వబ్రాహ్మణ సేవా సం ఘ అధ్యక్షులు బంగారు పెద్ద శ్రీనివాసాచారి తెలిపారు.

## గణేష్ నిమజ్జనోత్సవంలో కోఆప్షన్ మహబూబ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగిన గణేష్ నిమజ్జన మహోత్సవంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా గణేష్ విగ్రహం వద్ద స్థానిక వైసిపి నాయకులతో కలిసి పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ మీద గణేష్ విగ్రహాన్ని నెలకొల్పి డిజెబ్బాలు, డ్యాన్సులు వేస్తూ బాణసంచా పేలుళ్ల మేళతాళాలతో వైభవంగా నిమ్మజ్జనానికి బయలుదేరి వెళ్లారు. ఈసంద ర్భంగా జరిగిన గణేష్ లడ్డు వేలంపాటలో మాజీసర్పంచ్ నల్లినరసింహులు కుటుంబ సభ్యులు, కలశం వేల ం పాట మాజీసర్పంచ్ బత్తుల శ్రీనివాసులు దక్కించుకు న్నారు. అనంతరం లడ్డు కలశం పాటలు దక్కించుకు న్న వారిని కమిటీ తరపున సన్మానించి అభినందనలు తెలి పారు. కార్యక్రమాల్లో పలువురు గ్రామస్థులు పాల్గొన్నా రు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటికోట మన్నేరురేవు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 6 ట్రాక్టర్లను వాటి యజమానులను స్థానిక ఎస్ఐ అంకమ్మ సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇసుక లోడుతో ఉన్నా 2 ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి, ఇసుక లేని 4 ట్రాక్టర్ల యజమానులకు కౌన్సిల్ ఇచ్చి పంపించారు.

## చిడిపోతు వారసులైన ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తాం

పొన్నలూరు (రావులకొల్లు), మేజర్‌న్యూస్: చిటిపోతు, చిడి పోతు వంశీకులలో ప్రతి ఒక్కరికి చివరివరకు అండగా నిలుస్తామని చిడిపోతు వంశీకుల వ్యవస్థాపక అధ్యక్షులు టుబాకో బోర్డ్ చైర్మన్ చిడిపోతు యశ్వంత్ తెలిపారు. మండలంలోని రావులకొల్లు గ్రామంలో ఆది, సోమవారాల్లో చిటిపోతు, చిడిపోతు వంశస్థుల సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు టుబాకో బోర్డ్ చైర్మన్ చిడిపోతు యశ్వంత్ మా ట్లాడుతూ చిడిపోతు వంశస్థులు ఎక్కడ ఉన్నా వారికి అవసరమైన విద్య వైద్యం ఉపాధి సదుపాయాలు కల్పిం చడంలో మా సేవా సమితి పనిచేస్తుందని తెలిపారు. అదేవి ధంగా 15 మంది విద్యార్థిని విద్యార్థులకు 10, ఇంటర్మీ డియట్ లో మెరిట్ విద్యార్థులకు 15వేల రూపాయలు ప్రోత్సాహకం, ఇంజనీరింగ్ విద్యార్థినికి 50వేల రూపాయలు స్కాలర్ షిప్ చెక్కులను సభ్యులు సోమవారం పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలో హెల్ప్ హాస్పిటల్ వారి





సౌజన్యంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరంలో 200 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో 50 మందిని మెరుగని వైద్యం కోసం విజయవాడ హెల్ప్ హాస్పిటల్‌కు పంపించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిడిపోతు వెంకటేశ్వర్లు, చిటిపోతు మస్తానయ్య, చిటిపోతు వీరబాబు, చిడిపోతు వెంకటేశ్వర్లు, చిడిపోతు సురేష్, చిటిపోతు మస్తానయ్య, చిటిపోతు నాసరయ్య, చిడిపోతు మాధవరావు, చిడిపోతు శ్రీనివాసరావు, చిడిపోతు రామకృష్ణ తోపాటు గ్రామస్తులు పలువురు హాజరయ్యారు.

## వరద బాధితులకు సాయం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఇటీవల కాలంలో వచ్చిన వరదలకు స్పందించి సోమవారం విజయవాడ నగరంలో ఉన్న వాంబే కాలనీ, వైయస్సార్ కాలనీ క్రీస్తు సంఘముల సభ్యులకు దోర్నాల టౌన్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో సువార్తికు లు చాట్ల గంగయ్య, చాట్ల రాజు, సింగా రాజేష్‌లు బియ్యం, కిరాణా సరుకులు కూరగాయలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక సువార్తికులు గొల్లపూడి జోషప్ మైకెల్, చాట్ల యిర్మీయా, చిలక కోటయ్య, పులుకూరి పెద్ద యోహాను, సంఘ పెద్దలు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అన్నదానం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవర ణంలో మైనారిటీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సం దర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమం లో మైనారిటీ పరిరక్షణ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పూల బాబు మీడియాతో మాట్లాడుతూ నెలలో రెండు పర్యా యాలు, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో, ప్రభుత్వ వైద్యశాల లో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రయాణికులకు, రోగులకు అన్నదాన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరాలు, శ్రీశైలం వెళ్లే భక్తుల సౌకర్యార్థం మంచినీటి చలివేంద్రాలు, నిరుపేదలైన వారికి నిత్యవసర వస్తువులు అందించటం, మైనారిటీ పరిరక్షణ హక్కుల సమితి ఆధ్వ ర్యంలో రక్తదానం నిర్వహించటం, తదితర సేవా కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇటీవల కలెక్టర్ తమీమ్ అన్సారియా దోర్నాలలో పర్యటిం



చిన సందర్భంగా నిరుపేదలైన వారికి ఇంటి స్థలాలు మం జూరు చేయాలని వినతి పత్రం అందజేశామని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు, షేక్ అబ్దుల్ కరీం ఉపాధ్య క్షులు, ఎస్.కె అల్లాబకాష్ సెక్రటరీ, ఎస్.కె మహబూబ్బాషా సెక్రె టరీ, ఎస్కే వాజిత్, ఖజానా దారుడు, కార్యవర్గ సభ్యులు, ఎస్కే చికెన్ వలి, ఎస్కే సుభాని పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి, ఏడు మంది అరెస్టు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం లోని యడవల్లి గ్రామంలో పేకాట శిబి రాలపై పోలీసులు దాడులు నిర్వహించా రు. కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం తో దోర్నాల ఎస్సై సిబ్బందితో కలిసి వెళ్లి ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 7 మం దిని అదుపులో తీసుకొని వారి వద్ద నుం చి రూ.1650లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద దోర్నాల మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన పేకాట, జూదం వంటి చట్ట వ్యతిరే కమైన కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వంగవీటి రంగా కబడ్డీ టోర్నమెంట్ విజేతగా రంగా యూత్ ఫోర్స్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో దివంగ తనేత, కాపునాడు ముద్దుబిడ్డ వంగవీటి మోహనరంగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ విజేతగా పట్టణానికి చెందిన వియంఆర్ యూత్ ఫోర్స్ జట్టు విజేతగా నిలిచింది. అదేవిధంగా ద్వితీయస్థానంలో రెడ్ బుల్స్ జట్టు, తృతీయస్థానంలో జాతిరత్నాలు జట్టు నిలిచాయి. ఈసంద ర్భంగా విజేతలకు స్థానిక యస్ఐ బి.ప్రేమ్ కుమార్ బహుమ తులు అందజేశారు. అనంతరం యస్ఐ మాట్లాడుతూ వినా యకచవితి పండుగ సందర్భంగా ప్రకాశం నెల్లూరు జిల్లాలస్థాయిలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం అభినం దనీయమని అదేవిధంగా క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని ఐకమత్యంగా కబడ్డీ టోర్నమెంటులో



పాల్గొని విజయవంతం చేయడంపట్ల అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు సంగిశెట్టి శ్రీనివాసులు నాయుడు, బోయిన రాయుడు, తోట నారాయణ నాయుడు, పలువురు పట్టణ ప్రముఖులు, క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదిన వేడుకల్లో పాల్గొనాలి



పెద్ద దోర్నాల, మేజ ర్ న్యూస్: స్థానిక శివ సదనం నందు ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టిన రోజు సంద ర్భ ంగా కేక్ కటింగ్ కార్య క్రమంలో బిజెపి కార్యకర్తలు అందరూ పాల్గొనాలని తెలిపారు. బిజెపి మండల అధ్యక్షులు సురవరం గండి వీరా రెడ్డి ఒక ప్రకటన తెలిపారు.

## కంటి ఆపరేషన్లకు తరలిన వృద్ధులు

కనిగిరి, మేజర్‌న్యూస్: జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 2 ప్రత్యేక వాహనాల్లో కంటి ఆపరేషన్లకు సోమవారం వృద్ధులను తీసుకెళ్లారు. ఈ నెల 14న ఐ క్యాంప్ రివ్యూ తోపాటు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 106 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా 84 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 73 మంది ఎమ్మెల్యే ఉగ్ర



నరసింహారెడ్డి ఏర్పాటు చేసిన 2 ప్రత్యేక వాహనాల్లో పెద కాకాని శంకర కంటి ఆసుపత్రికి తరలివెళ్లారు. వీరందరు ఆపరేషన్ అనంతరం బుధవారం తిరిగి కనిగిరి రానున్నారు.





# ఊరంత గణపతి

## 26 సంవత్సరాలుగా కుల, మత, పార్టీలకు అతీతంగా ఒకే గణపతి

### తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఒమ్మెవరం గ్రామంలో గత 26 సంవత్సరాలుగా కుల,మత,పార్టీలకు అతీతంగా గ్రామం మొత్తం కలసి ఒకే వినాయకుడు బొమ్మను ఏర్పాటు చేసి తొమ్మిదిరోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. మొదటి రోజు విగ్రహ దాత పూజతో మొదలయ్యే పూజా కార్యక్రమాలు రెండవ రోజు ఆర్యవైశ్యులతో, మూడవ రోజు నార్నే, వీరగంధం, కోయి కుటుంబాలవారు, నాల్గవరోజు రజకులు, ఐదవ రోజు అల్లంనేని, పిన్నింటివారు, ఆరవరోజు కొమ్మాలపాటి, ఏడవరోజు పిన్నక, ఎనిమదవరోజు కోట, తొమ్మిదవరోజు ఉద్యోగులు, గ్రామ యువతీ, యువకులు పూజా కార్యక్రమాలు ముగించుకొని తదుపరి గ్రామంలోని పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించి పదవరోజు ఉదయం ఒమ్మెవరం గ్రామం నుండి వినాయకుడు శోభాయాత్ర ప్రారంభమై ఉప్పుగుండూరు, నీలాయపాలెం, మీదగా పల్లెపాలెం సముద్రతీరంలో నిమర్జన కార్యక్రమం నిర్వహిస్తారు. అయితే ఈ సంవత్సరం వినాయకచవితి పదిరిలో ఏర్పాటు చేసిన లడ్డును అదే గ్రామానికి చెందిన అల్లంనేని సాయికృష్ణ 47,116 రూపాయలకు తమ సొంతం చేసుకున్నారు.

## పంచాయితీరాజ్ శాఖకు ప్రపంచ గుర్తింపుపై హర్షం : వీరభద్రాచారి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన గుర్తింపు సందర్భంగా నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి,సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీర భద్రాచారి హర్షం వ్యక్తం చేశారు. సోమ వారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆ శాఖకు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆగష్టు 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయితీలలో చేపట్టిన గ్రామ సభలు వలన ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం అభినందనీయమ న్నారు. ఇది స్థానిక సంస్థలకు, మొత్తం పంచాయితీరాజ్ వ్యవస్థకు దక్కిన గౌరవంగా భావించాలని అన్నారు. పవన్ కళ్యాణ్ మంత్రిగా పంచాయితీ రాజ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్న పూర్తి విశ్వాసం నేడు స్థానిక సంస్థల ప్రతినిధులులో నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు మన్నం శ్రీనివాస్, బి.రామూ యాదవ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి డాక్టర్ ఏలూరి జన్మదిన శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: భారత ప్రధాని నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ బీజేపీ నాయకుడు డా.ఏలూరి రామచంద్రారెడ్డి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో ఇలా పేర్కొన్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో కృషి చేసే నాయకుడు మోదీ. ప్రజాసేవలో తరిస్తున్న ఆయన దీర్ఘాయుష్కుడై, ఆరోగ్యవంతుడై జీవించాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అంటూ పేర్కొన్నారు. అటువంటి గొప్ప నేత మళ్ళీ మళ్ళీ ప్రధాని కావాలని దేశం మరింత అభివృద్ధిని సాధించాలని కోరుకుంటు న్నట్టు డాక్టర్ ఏలూరి తెలిపారు.

## మండల బిజెపి అధ్యక్షునిగా గొట్టుముక్కల శివప్రసాద్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ కొత్తపట్నం మండల అధ్యక్షునిగా పల్లెపాలెం గ్రామానికి చెందిన గొట్టిముక్కల శివప్రసాద్‌ను నియమించారు. మండల అధ్యక్షునిగా నియమించినందుకు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో మీరు నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, మండల స్థాయిలో భారతీయజనతాపార్టీ యొక్క కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు, నిధుల విషయాలను ప్రజలకు తెలియచేస్తూ, మరెన్నో కార్యక్రమాలు విస్తృతస్థాయిలో నిర్వహించగలనని మనవి చేసున్నాను. దేశభక్తికి, సిద్ధాంతాలకు, విలువలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే మహోత్కృష్టమైనది మన భారతీయ జనతా పార్టీ అని సగర్వంగా భావిస్తున్నానన్నారు. శక్తి వంచన లేకుండా నేను చేయవలసిన విధులను, ప్రజలకు చేరవలసిన నిధులను, మోడీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను గురించి ప్రతి గడపకు తెలియచేసే విధంగా నా కార్యాచరణ ఉండబోతుం దన్నారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నిర్లక్ష్యంగా అతివేగంగా ఆటోను నడుపుతూ పలువురు మహిళలని ఢీకొట్టిన ఘటనలో ఆటో డ్రైవరుపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ బి.ప్రేమ్ కుమార్ తెలిపారు. వివరాలకు ఎస్సై కథనం ప్రకారం మండలంలోని గణేశునిపల్లి గ్రామానికి చెందిన కవులూరి మస్తానమ్మ, ఆమె మరదళ్లు ఖాసీంబి, సాజియా వారిపిల్లలు ఏ కొత్తపల్లి వెళ్లేరోడ్డులో 14తేదీ శనివారం సాయంత్రం కొంతదూరం నడిచి తిరిగి ఇంటికి వస్తుండగా అదేరోజు సాయంత్రం 6గంటల సమయంలో గణేశు నిపల్లి గ్రామం చికెన్ కొట్టు సమీపంలోకి రాగానే వెనుక వైపుగా అతివేగంగా నిర్లక్ష్యంగా ఆటో నడుపుకుంటూ వస్తున్న పోకలసుధాకర్ అనేవ్యక్తి తనఆటోతో వారిని ఢీకొట్టారు. ఈ ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలు ఫిర్యాదు మేరకు సుధాకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.

## నూతన యస్ఐగా సుమన్ నియామకం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీసు స్టేషన్ నూతన ఎస్ఐగా ఆర్.సుమన్ నియమిస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలు సోమవారం ఆదేశాలు జారీచేశారు. సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న బి.ప్రేమ్ కుమార్‌ను ఒంగోలు విఆర్‌కు అదేవిధంగా ఒంగోలు విఆర్‌లో పనిచేస్తున్న సుమన్‌ను స్థానిక పోలీసుస్టేషన్‌కు బదిలీ చేసినట్లు ఎస్పీ ఉత్తర్వులు జారీచేశారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సభలో బిళ్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుంటూరులో సోమవారం నిర్వహించిన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాట సభలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య పాల్గొన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రావణ్ కుమార్ సభలో ప్రసంగించారు. ఈ రాష్ట్రంలో ఉన్న పార్టీలు అగ్రవర్ణాలకు మాత్రమే నని షెడ్యూల్ కులాల వారికి ఎవరికీ ఎటువంటి న్యాయం చేయరని వర్గీకరణ కుట్ర ద్వారా పొట్ట బయలు అయిందని తెలియజేశారు. షెడ్యూల్ కులాలకు న్యాయం జరగాలంటే షెడ్యూల్ కులాల అందరం కలిసి ఒక రాజకీయ పార్టీని స్థాపించుకుని ముందుకు సాగి మన హక్కులను కాపాడుకోవాలని, వర్గీకరణకు వ్యతిరేకంగా షెడ్యూల్ కులాల అందరికీ న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని పిలుపునిచ్చారు.

## ఘనంగా మిలాద్ ఉల్ నబి వేడుకలు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మిలాద్ ఉల్ నబి ముహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్ బిస్కెట్ ప్యాకెట్, అరటి పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా సన్ జో అనాథ వికలాంగుల మానసిక ఆశ్రమం నందు దివ్యాంగులకు కూడా బ్రెడ్ బిస్కెట్స్ అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు రసూల్ సాహెబ్, అతహర్ బాషా, గఫార్ స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్షులు రియాజ్, సఫీయుల్లా, అఫ్జల్, నాసర్, ఇర్ఫాన్, మీరవాలి, నౌమాన్, అరాఫత్, సభ్యులు, కలర్స్ గ్రూప్ సభ్యులు జ్యోతి ప్రసాదరావు పంపిణీ చేశారు.

## కార్యకర్తలకు అండగా జనసేన

### – ఇంచార్జి డాక్టర్ మెకపాటి గౌతమ్ రాజు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: గత కొన్ని రోజులుగా యాక్సిడెంట్ అయ్యి అనారోగ్యంతో బాధపడుతున్న జనసేన కార్యకర్త జడ్డా వెంకటయ్య ఆరోగ్యం గురించి తెలుసుకున్న జనసేన పార్టీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ పాకనాటి గౌతంరాజు ఆ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబానికి కావలసిన నిత్యవసర సరుకులు అందజేయించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జాయింట్ సెక్రటరీ కే.చిన్నపాల్, జనసేన నాయకులు సందీప్, రాజు, యోహాను పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, మేజర్ న్యూస్. పట్టణంలోని ముస్లిం షాదీఖానాలో మండల టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రఫీ కుమార్తె, హోటల్ బిలాల్ కుమారునితో జరిగిన వివాహ (నిఖా) వేడుకలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని లలితా నగర్‌లో టీడీపీ మాజీ ఎంపీటీసీ, దళిత నాయకులు మెడబలిమి అచ్యుతరావు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోండి

టిడిపి కార్యకర్తలపై దాడులకు నిరసిస్తూ ర్యాలీలకు పిలుపు

ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన తెలుపనున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఎన్నికలలో వైకాపా నాయకులు చేసిన దౌర్జ న్యాలు, దాడులు గురుంచి ప్రజలు కు తెలుసునని, ప్రజా విశ్వాసం లేని వైసిపీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టి రాజకీయాలు చేయడం సరికాదని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హితవు పలికారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు వంద రోజులు పాలనలో ప్రజల కోసం, ప్రజాభివృద్ధి కోసం నిరంత రం పాటుపడుతున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయి ప్యాలెస్‌లో ఉండి ఇప్పుడు అధి కారం కోల్పోయిన కొద్దిరోజుల్లోనే తట్టుకోలేక వైసీపీ అధినేత మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం కార్యాలయంపై దాడి చేసిన ఆనాటి ఎంపీ నందిగామ సురేష్, మాచర్ల లో అల్లర్లు సృష్టించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సబ్‌జైల్లో ఉంటే పరామర్శించేందుకు ప్రజల మధ్య కు వచ్చారు. ఆయన బాటలో మన దర్శి వైసీపీ నాయకులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కూడా దేకనకొండలో టిడిపి వారిపై దాడులు చేసి దౌర్జన్యాలు చేసిన వారు సబ్ జైల్లో ఉంటే పరామర్శలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి ప్రాంతంలో ఇలాంటి దాడులు ఎప్పుడులేవని సెలవిచ్చారు. అయ్యా శివప్రసాద్‌రెడ్డి ఎన్నికల్లో మీరు చేసిన దౌర్జన్యాలు దాడులు ప్రజలందరికీ తెలుసు మేము స్వల్ప తేడాతో ఎందుకు ఓడి పోవలసి వచ్చిందో ప్రజలకు అర్థం చేసుకున్నారు. ప్రజా విశ్వాసం లేని మీరు ప్రజలను రెచ్చగొట్టి ఇంకా రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదు. ఇక దర్శి ప్రాంత ప్రజా నీకం నీమాటలు నమ్మే పరిస్థితుల్లో లేరు. ఇప్పటికైనా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం, దర్శి ప్రాంత అభివృద్ధికి మీ వంతు మీరు కూడా సహకరించండి. మంచి సల హాలు ఇవ్వండి అంతే గాని ఇంకా వర్గాల మధ్య కులాల మధ్య గొడ వలు సృష్టించేందుకు రాజకీయాలు చేసేందుకు రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దని శివప్రసాద్ రెడ్డికి హితవు పలుకుతున్నాము. ఇటీవల కాలంలో దర్శి మండలం కొత్త రెడ్డిపాలెం, బొట్లపాలెం, కురిచేడు మండలం దేకనకొండ వంటి అనేక గ్రామాలలో టిడిపి కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు దాడులకు తెగబడు తున్నప్పటికీ వెనకేసుకు రావడం ఏంటని గొట్టిపాటి లక్ష్మీ ప్రశ్నిం చారు. ఇప్పటికైనా దర్శి నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణ నెలకొనే లాగా వైసీపీ శ్రేణులను సమన్వయ పర్చు కోవాలని బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి గొట్టిపాటి లక్ష్మి హితువు పలికారు.

# రైతులకు అండగా ఎన్డీయే ప్రభుత్వం

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి, జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామిని కలిసిన రైతు సంఘాల నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం నాయుడు పాలెంలోని క్యాంప్ కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయి లో రైతులకు అందజేసి ప్రాజెక్టును మేమే పూర్తి చేస్తామన్నారు. గుండ్లకమ్మ పెండింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. కరువు పీడిత ప్రాంతమైన ప్రకాశం జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంత్రి స్వామిని కలిసిన వారిలో ఎస్‌కెఎం ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, పమిడి వెంకటరావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకట రామయ్య, ఏపి రైతు సంఘం కె.వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, ఒంగోలు నగర అధ్యక్షు రాలు నాగలక్ష్మీ, విప్లవ రైతు సంఘం జిల్లా కన్వీనర్ సురేష్, ఎస్‌కె మాబు, ప్రజా సంఘాల నాయకులు, నేతలు సిహెచ్ సుధాకర్‌రావు, మండవ శ్రీనివాస రావు, వెంగయ్యలు ఉన్నారు.

# తీరంలో నిమజ్జన సందడి

కొత్తపట్న సముద్రతీరానికి గణనాధులు

మండపాల వద్ద నుండి

ఊరేగింపులు, డిజే సందడి

సాంప్రదాయబద్ధంగా సముద్రంలో

వినాయకుని నిమజ్జనాలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: కోలాహాలంగా గణనా ధుల నిమజ్జనాలు జరుగుతున్నాయి. వినాయ కుని భక్తులతో కొత్తపట్నం తీరం సందడిగా మారింది. ఒంగోలు నగరంతో పాటు పలు ప్రాంతాల నుండి గణనాధులను నిమజ్జన నిమిత్తం సముద్ర తీరానికి తీసుకొస్తున్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం మేళ తాళాలతో నిమజ్జనానికి కొత్తపట్నం సముద్ర తీరంకు తీసు కెళ్లారు. పూజలందుకున్న గణపయ్యను భక్తులు సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. రాజేష్, శ్రావణ్ కుమార్, నాగేశ్వరరావు, శ్రీకాంత్, కోటి, బాబు నాయక్, మాయలూరి వెంకటేష్, వెంకట సాయి, హనీ, సాయి, జెసిబి రాజు, అశోక్, గొల్లపూడి కోటి, చెరుకూరి సాయి, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఎత్తిపోతల పథకం నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అమ్మనబ్రోలు గ్రామంలో కనుపర్తి ఎత్తిపోతల పథకం నీటి విడుదల కార్యక్రమాన్ని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్, దీవి పున్నారావు, కనపర్తి ఎత్తిపోతల అధ్యక్షుడు ఈదర వెంకట కృష్ణారావు, మండల వ్యవసాయ అధికారి వెంకట్రావు, ఎత్తిపోతల పాలకులు సభ్యులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితుల సహాయం క్రింద రూ.2.16లక్షలు అందజేత

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గొట్లగట్టు, గరిమినపెంట గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు రూ. 2,16,000 లు విరాళాలు సేకరించి విజయవాడ వరద బాధితుల సహాయార్థం కింద మండల టిడిపి కన్వీనర్ ఎం బాబురావు సోమవారం అందజేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనలతో ఆ రెండు గ్రామాల నాయకులు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, టీడీపీ నాయకులు పరిటాల సుబ్బయ్య, ఎదుబాటి మల్లికార్జున లు ఈ కార్యక్రమంలో పొదిలి తిరుపతయ్య, వేముల శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ స్విమ్మింగ్ విజేతకు ఘన సత్కారం



పొదిలి, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ స్విమ్మింగ్ పూల్ కాంపిటీషన్లో గోల్డ్ మెడల్స్ సాధించిన గోపనబోయిన శ్రీని వాస్‌కి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ నివాసంలో అంతర్జా తీయ స్విమ్మింగ్ విజేతకు సత్కరిం చారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన 9 దేశాల స్విమ్మింగ్ కాంపిటీషన్లో మన పొదిలి మండలంలోని గోగినేని వారి పాలెంకు చెందిన గోపన బోయిన శ్రీనివాసులు నేపాల్‌లో 3 గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ వారి సతీమణి మాధవి వారి నివాసంలో విజేతకు శాలువాతో సత్కరించి నగదు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంలో భాస్కర్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మరి ఎన్నో గోల్డ్ మెడల్స్ సాధించి మన భారతదేశ ఖ్యాతిని ప్రపంచం మొత్తం గర్వించే విధంగా చేయాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సోమిశెట్టి శ్రీదేవి, మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, తెలుగుదేశం పార్టీ నాయకులు సామి రాజా, సోమిశెట్టి చిరంజీవి, షేక్ కమర్, షేక్ సలీం, పొదిలి మండల ఎస్సీ నాయకులు ఎద్దు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి: సీఐ సుబ్బారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్కాపురంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలోని పలు వీధుల్లో పర్యటించి దుకాణాదారులకు సిఐ సుబ్బారావు, ఎస్ఐ సైదుబాబు హెచ్చరికలు జారీచేశారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా వస్తువులను రహదారిపైకి ఉంచి విక్రయాలు జరుపుతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కావున వాహనదారులు,వ్యాపారస్తులు, పోలీసు వారికి సహకరించవలసిందిగా సిఐ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకుని నిమజ్జన ఊరేగింపు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.గుడి పాడులో గ్రామ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన వేడుకలు సోమవారం గ్రామ పురవీధులలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలచే ఏర్పాటు చేసిన కోలాట నృత్యం చూపర్లను ఆకట్టుకుంది. ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ముస్లిం సోదరులకు స్వీట్లు పంపిణీ చేసిన సీఐ సుబ్బారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మిలాన్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని పేద ముస్లింలకు ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ సుబ్బారావు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సైదా బాబు ,సిబ్బంది పాల్గొన్నారు.

## కైతేపల్లి పంచాయతీలో వినాయక లడ్డును పాడిన అలపర్తి సృజన్



రేపల్లే మేజర్ న్యూస్: కైతేపల్లి గణేష్ యువసేన సమితి ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమానికి ముం దు గా ఆనవాయితీగా వస్తున్న లడ్డును వేలంపాట నిర్వ హిం చగా అలపర్తి సృజన్ 1,40,000 వేలంపాటలో పాడి లడ్డూను దక్కించుకున్నారు.సమితి సభ్యులు వాయిద్య మేళాలతో లడ్డును గ్రామంలో ఊరేగించి సృజన్‌కు అం దజేశారు. ఈ సందర్భంగా సృజన్ మాట్లాడుతూ వినాయ కుని లడ్డును దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉంద ని ఈ ఆనందాని మాటల్లో చెప్పలేనని ఆయన తెలిపారు.

# సీపీఎం నేత సీతారాం ఏచూరికి నివాళి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ రాజగోపాలరెడ్డినగర్ గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామశాఖ సభ్యులు పంట ఏడుకొండలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం మండల కన్వీనర్ వెల్లంపల్లి ఆంజనేయులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోడపాటి హనుమంతరావు మాట్లాడుతూ తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన ఏచూరి తన మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడేలా తన శరీరాన్ని ప్రయోగాల కోసం మెడికల్ కాలేజీకి ఇచ్చి డాక్టర్ చదివే విద్యార్థులకు ఉపయోగపడటం జరిగిందన్నారు. మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎంలో చేరిన ఏచూరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను చేసిన నేత అని కొనియాడారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిం చిన వ్యక్తి అని అన్నారు. అంతర్జాతీయంగా మేధావిగా పేరు గాంచిన గొప్ప నేత అని కొనియాడారు. ఏచూరి ఆశయాల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్, యూని యన్ మండల కార్యదర్శి కత్తి తిరుపతమ్మ, శ్రీనివా సరెడ్డి, మండే దాస్, మణిక చిరంజీవి, పద్మ పాల్గొన్నారు.

**టంగుటూరులో ఏచూరికి ఘన నివాళి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి చిత్రపటానికి కొణిజేడు గ్రామ సిపిఎం నాయకులు ఘన నివాళులర్పించారు. మండలంలోని కొణిజేడు గ్రామంలో సోమవారం సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి షేక్ మేరాస్ అధ్యక్షతన సీతారం ఏచూరి సంతాప సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ వి.మోజెస్ పాల్గొని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీకి సీతారం ఏచూరి చేసిన సేవలను కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం, నమ్మిన సిద్ధాంతాల కోసం సీతారం ఏచూరి కడవరకు పోరాడిన మహోన్నత వ్యక్తిని తెలిపారు. సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీవ్ర నష్టమని, ఆయన ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.కోటయ్య, టి.రామకోటయ్య, మక్కెన శ్రీనివాసరావు, తన్నీరు రామారావు, కొమ్ము ప్రభుదాసు, గుంటూదాస్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని లింగారెడ్డిపల్లి పంచాయతీ కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు సోమవారం నిర్వహించారు. వివిధ రకాల పోషక పదార్థాలతో లోగోను ప్రదర్శించారు. ఈ సంధర్భంగా ఐసిడిఎస్ పర్యవేక్షరాలు ఎమ్‌విఎస్ పార్వతి మాట్లాడుతూ మనం తినే ఆహారంలో అన్ని రకాల పోషక పదార్థాలు సమపాలల్లో ఉంటే దానినే సమతుల ఆహారం అని, వాటిలో ఏవి లోపించిన పోషకాహార లోపం కలుగుతుందన్నారు. పాలు, గుడ్లు, బెల్లము, ఖర్జూరాలు, బాలామృతంతోపాటు చిరు, పప్పు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. 3-6 సంవత్సరముల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపి ఆట పాటలతో ప్రీస్కూల్ విద్యను అభ్యసించేలా చూడాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. తదుపరి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. అనంతరం పోషకాహార ప్రాముఖ్యతను తెలుపుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ సరస్వతి, ఎం.జ్యోతి, ధనలక్ష్మి, హెల్పర్ భాగ్యలక్ష్మి, గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## నేడు పంగులూరులో విశ్వకర్మ జయంతి వేడుకలు



పంగులూరు, మేజర్‌న్యూస్: శ్రీ గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు మండల కేంద్రము పంగులూరులో మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు మండల విశ్వ బ్రాహ్మణ సేవా సంఘాల సమైక్య నాయకులు పూసపాటి సాంబశివరావు, మచ్చ వెంకటేశ్వర్లు, తక్కెళ్ళ పాటి రామకృష్ణ తెలిపారు. పంగులూరులోని పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంగులూరు ఎస్సై బి వినోద్ బాబు విచ్చేస్తున్నారని తెలిపారు. రేణంగివరం పోలీస్ స్టేషన్ లో ఎస్సై వినోద్ బాబుకు ఆహ్వాన పత్రమును విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు అందజేశారు. ఈ విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో విశ్వకర్మ సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవాచన, విశ్వకర్మ కలశ పూజ, పతాకావిష్కరణ, గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని యజ్ఞం మహో త్సవం నిర్వహిస్తున్నట్లు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండ లంలో ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘీయు లంతా పాల్గొని జయప్రదం చేయాలని మండల విశ్వ బ్రాహ్మణ సేవా సంఘాల సమైక్య నాయకులు తెలిపారు.

## నైతికతే నిజమైన స్వేచ్ఛ పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: జమాఅతె ఇస్లామి హింద్, మహిళా విభాగం జాతీయస్థాయిలో 'నైతికతే నిజమైన స్వేచ్ఛ' అనే నినాదంతో సెప్టెంబర్ మాసంలో దేశ వ్యాప్త ప్రచార ఉద్యమాన్నీ నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా జె.ఐ.హెచ్, జి.ఐ.ఓ మార్కాపురం మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్,మార్కాపురంలో 'నైతికతే నిజమైన స్వేచ్ఛ' అనే నినాదంతో పోస్టర్, కరపత్ర ఆవిష్కరణ జరిగింది. జె.ఐ.హెచ్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి తబస్సుమ్ మాట్లాడుతూ నేడు సమాజంలో మితిమీరిన స్వేచ్ఛ పేరుతో చోటుచేసుకుంటున్న అనార్థాల వల్ల మహిళలపై చెడు ప్రభావం చూపుతోందని, కాబట్టి నిజమైన స్వేచ్ఛ అనేది కేవలం నైతికతతోనే సాధ్యమనే యదార్థాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే సదుద్దేశంతో ఈ జాతీయ స్థాయి ఉద్యమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్య్రక్రమంలో జె.ఐ.హెచ్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు షాహెదా, జి.ఐ.ఓ పట్టణ అధ్యక్షురాలు సుమయ్య, జె.ఐ.హె చ్ మహిళ విభాగం కార్యకర్తలు అమీనా, ఆసిఫా, ఆయెషా, బీబి జాన్, ఆయిషా, బషీరున్నిసా, హీనా, ఆఫియా పాల్గొన్నారు.

## లంక గ్రామాల్లో ఈరే మినిస్ట్రీస్ సేవలు అమూల్యం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన వర్షాలు,వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను,భట్టిప్రోలు మండలాలలోని పెదలంక గ్రామంలో 250 కుటుంబాలకు. దుస్తులు,నిత్యవసర సరుకులు ఈరే మినిస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ కె.సుధీర్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని తిప్పలకట్ట గ్రామంలో 450 కుటుంబాలకు దుస్తులు, నిత్యవసర సరుకులను అందజేశామన్నారు.అదేవిధంగా భట్టిప్రోలు మండలంలోని పెదలంక గ్రామంలో 250 కుటుంబాలకు దుస్తులు,నిత్యవసరకులు అందజేశామన్నారు. లంక గ్రామాల్లో ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలు.ఇంకా కొన్ని గ్రామాల్లో వరద బాధితులు సహాయం చేయాలనుకున్నామన్నారు.పేద ప్రజల సేవ చేయటంలో ఈరే మినిస్ట్రీస్ ముందంజలో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు పి.ప్రకాష్,సంజీవరావు,ఈరే మినిస్ట్రీస్ బృందం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో గొలుసు అపహరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఏబీ ఎం హై స్కూల్ పక్క వీధిలో స్టార్ కిడ్స్ స్కూల్ ముందర గుర్తు తెలియని వ్యక్తి పల్సర్ వాహనంపై వచ్చి అటుగా వెళుతున్న నాగులపల్లి దీప (27) అనే మహిళ మెడలో నుంచి మూడు సవర్ల బంగారపు గొలుసుని లాక్కొని వెళ్ళిపోయాడు ఆమె మెడకి గాయం అయ్యింది వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశారు ఘటన స్థలానికి చేరుకొని సీఐ షేక్ అహ్మద్ జానీ స్థానికుల దగ్గర నుండి సమా చారం సేకరిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న దుకా ణాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ఫుటేజ్ లు సేకరించి దొంగను పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.